క్లుప్తంగా

రేషన్ కార్డులే ఇవ్వలే.. సన్నబియ్యం ఇస్తరా?

అశ్వాపురం: తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్‌కార్డులే ఇవ్వని సీఎం కేసీఆర్ సన్నబియ్యం ఇస్తారా? రేషన్‌కార్డు దారులకు బీమా కల్పిస్తారా? అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, పొంగులేటి శ్రీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాస రావు ప్రశ్నించారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయని సీఎం కేసీఆర్.. మరోసారి ప్రజలను మాయమాటల తో మోసం చేయాలని చూస్తున్నారని విమర్శిం చారు. అశ్వాపురంలో ఆదివారం ఆయన విలేక రుల సమావేశంలో మాట్లాడారు. గ్యాస్ సిలీం డర్ ధరలు మా పరిధిలో లేవని, ధరలు తగ్గిం చాలని కేంద్రంలోని బీజేపీకి వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు చేసిన బీఆర్ఎస్ పార్టీ.. సిలిండర్ రూ.400కు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్, కేసీఆర్ మాయ మాటలు ప్రజలు నమ్మె స్థితిలో లేరని, కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

యూత్ వైస్ ప్రెసిడెంట్‌గా శివకుమార్

దుమ్ముగూడెం: భద్రాచలం నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్‌గా లంక శివకుమార్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఉత్తర్వులు జారీ చేయ గా భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య నియామక పత్రాలను ఆదివారం అందజే శారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో ఉన్న నాకు బాధ్యత కలిగిన పదవి రావడానికి ఎన్నికకు కృషి చేసిన ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్‌కు, బుడగం శ్రీనివాస్‌కు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరేల రవికుమా ర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదరి ప్రదీప్, అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ చింతిరేలా సుదీర్, దుమ్ముగూడెం యూత్ ప్రెసిడెంట్ కోడి చంటి, నాయకులు అడబాల వెంకటేశ్వర్లు, బంధం శ్రీనివాస్‌గౌడ్ సరెళ్ల వెంకటేష్ తదితరు లు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం



ములకలపల్లి: హెల్త్ క్యాంపులో మాట్లాడుతున్న కేదారేశ్వరరావు

ములకలపల్లి: మండలపరిధిలోని మంగలిగుట్ట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ, కిన్నెర సాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. స్థానిక సర్పంచ్ బైటి రాజేశ్ శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ సత్యనారాయణరాజు 115 మందిని పరీక్షించి, మందులను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు రాయల కేదారేశ్వరరావు మాట్లాడుతూ.. క్లబ్ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. కార్యదర్శి రేపాక ప్రసా దరావు, అనుమల శ్రీనివాస్, మడకం సుశీల, పెనుబల్లి ప్రసాద్, గంగులు, కోండ్రు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలపై జాగ్రత్తగా ఉండాలి

చర్లరూరల్: జ్వరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ సందీప్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కందిపాడు గ్రామంలో ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 64 మందికి వైద్య చికిత్సలు అందించి, వారికి కావ లసిన మందులను పంపిణీ చేశారు. రవి, సూపర్ వైజర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

నిలిచిన తాగునీటి సరఫరా

అశ్వాపురం: మండల కేంద్రంలో ప్రదాన రహ దారికి ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతుండగా.. పనులలో మిషన్ భగీరథ తాగునీరు సరఫరా పైపులు పగిలిపో యాయి. దీంతో అశ్వాపురం గ్రామ పంచాయ తీలో సుమారు 250 కుటుంబాలకు గత కొంత కాలంగా మిషన్‌భగీరథ తాగునీరు నిలిచిపో యింది. పైపులైన్ మరమ్మతు పనులు చేపట్టక పోవడంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు చేపట్టి తాగునీరు అందేలా చర్య లు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను సర్పంచ్ బాణోత్ శారద ఆర్‌అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

వైఎస్సార్‌టీపీ సమావేశం

ములకలపల్లి: వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం మండలప రిధిలోని సీతాయిగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించారు. పార్టీ మండల అధ్య క్షుడు కందుకూరి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. నియోజకవర్గ అధికార ప్రతినిధి సోయం కృష్ణకు అశ్వారావుపేట ఎమ్మెల్యేగా అభ్యర్థిగా ప్రకటించాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. దమ్మపేట, అశ్వారావుపేట మండలాల అధ్యక్షుడు నెట్టా రామకృష్ణ, కుమా రస్వామి పాల్గొన్నారు.

ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీలక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. నియోజకవర్గాల్లోని ఆయా ప్రాంతాల్లోని దేవాలయాల్లో పూజలు మొదల య్యాయి. మరోవైపు, మేళతాళాల నడుమ అమ్మ వారి విగ్రహాలను పురవీధుల్లో ఊరేగిస్తూ, ఆయా చోట్ల ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో ప్రతిష్ఠించారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిం చారు. శరన్నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు శ్రీఆదిలక్ష్మిగా, బాలాత్రిపురసుందరీదే విగా, స్వర్ణ కవచాలంకృత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు దర్శించుకుని, తీర్థ ప్రసా దాలను స్వీకరించారు. – సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేటరూరల్: కొత్త మామిళ్లవారిగూడెంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



అన్నపురెడ్డిపల్లి: శ్రీబాలాజీ ఆలయంలో ఆదిలక్ష్మిగా దర్శనమిస్తున్న అమ్మవారు



దమ్మపేట: స్వర్ణ కవచాలంకృత రూపంలో అమ్మవారు..



మణుగూరురూరల్: అమ్మవారిని దర్శించుకుంటున్న బీటీపీఎస్ సీఈ బిచ్చన్న




అశ్వారావుపేటరూరల్: గ్రామ దేవతకు జలాభిషేకం చేస్తున్న మహిళలు



దుమ్ముగూడెం: లక్ష్మీనగరం గ్రామంలోని కనకదుర్గ ఆలయంలో భక్తులు



బూర్గంపాడు: సారపాక వర్తక సంఘం ఆధ్వర్యంలో..



గుండాలలో..



ములకలపల్లి: భక్త అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు..



చర్ల: పాతచర్లలో ప్రతిష్ఠించిన అమ్మవారు..

వరుస చోరీలతో బెంబేలు

- అర్ధరాత్రి పనికానిస్తున్న ముఠా
- తాజాగా 4 వ్యవసాయ మోటార్ల చోరీ
- పొలాల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు



దుమ్ముగూడెం: మండలంలో వరుస చోరీలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మండల వ్యాప్తంగా నిత్యం ఎదో ఒక చోట దొంగతనాలు నిత్యకృత్యం గా సాగుతున్నాయి. సెల్‌ఫోన్స్, డీజిల్, బ్యాటరీలు, ఇళ్లల్లో, తాజాగా మోటార్లు చోరీకి గురువుతు న్నాయి. ఇవన్నీ చేసేది చిల్లర దొంగలా, లేక ఆరితే రిన దొంగలా తెలియక ప్రజలు భయాందోళనల మధ్య బతకాల్సిన పరిస్థితి నెలకొంది.

వ్యవసాయ మోటార్ల చోరీ..

మండలంలోని దుమ్ముగూడెం గోదావరి ఒడ్డున వ్యవసాయం చేస్తున్న నలుగురు వ్యక్తులకు చెందిన వ్యవసాయ మోటార్లను గుర్తు తెలియని దొంగలు శనివారం రాత్రి దొంగిలించడంతో బాధిత రైతులు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆతుకూరి రమణయ్య, బైరెడ్డి సురేష్, కటుమూరి వేణు, సబ్బినేని చిరం జీవిలకు చెందిన వ్యవసాయ 5హెచ్‌పీ, 7హెచ్‌పీ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లారు. వ్యవసాయ సీజన్ సమయంలో ఇలా వ్యవసాయ రంగానికి చెం దిన వస్తువులు దొంగతనానికి గురైతే రైతుకు అద నపు భారం తప్పదు. ఇప్పటికే అరకొరగా సాగు తున్న వ్యవసాయానికి ఇప్పుడు ఈ దొంగల బెడద తగలడంతో రైతులు పొలాల వద్ద రాత్రుళ్లు కాప లాగా ఉండాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతు న్నాయి. పొలాల దగ్గర ఉన్న వ్యవసాయ మోటార్ల తో పాటు ఎరువుల బస్తాలు సైతం దొంగతనానికి గురువుతున్నట్లు తెలిసింది.

అడ్డుకట్ట లేదా..?

మండలంలో చోటుచేసుకుంటున్న వరుస దొంగత నాలను పోలీసులు అరికట్టలేరా అనే విమర్శలు ప్రజల నుంచి వినవస్తున్నాయి. నిత్యం మండలం లో ఎదో ఒక గ్రామంలో ఈ దొంగతనాలు చోటుచే సుకుంటు ఉండటంతో ప్రజలు ఏం చేయాలో తెలియక మదన పడుతున్నారు. అర్ధరాత్రి సమ యంలో గ్రామాల్లో పర్యటించే వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌లో ఉంచడంతో పాటు పోలీసులు రాత్రి వేళల్లో గ్రామాల్లో గస్తీ నిర్వహిస్తే దొంగత నాలను అరికట్టవచ్చని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పర్ణశాల దేవాలయానికి దర్శనానికి వచ్చిన సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలకు చెందిన భక్తు లకు చెందిన 30 ఫోన్లు హనుమాన్ జయంతి రోజు రాత్రి, మరుసటి రోజు మరో 30 ఫోన్లు చోరీకి గుర య్యాయి. ఇది జరిగి నెలలు కావస్తున్నా నేటికీ వాటి అచూకీ లేదు. అలాగే బ్యాటరీల చోరీలకు సం బంధించి నేటికీ ఎటువంటి పురోగతీ లేదు. పోలీస్ అధికారులు దొంగతనాలపై ప్రత్యేక దృష్టిపెట్టి చోరీలను అరికట్టాలని మండల ప్రజలు ముక్తకం ఠంతో కోరుతున్నారు.

నిఘా పెట్టాం..

మండలంలో చోటుచేసుకుంటున్న దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. త్వరలోనే దొంగత నాలకు ముగింపు పలుకుతాం. గతంలో చోరీలకు పాల్పడిన వారిపై దృష్టి పెట్టాం. ప్రజలు కూడా వ్యక్తిగతంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వ్యవ సాయ రైతులు తమ పొలాల దగ్గర కొంచెం వెసు లుబాటు చేసుకుని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసు కునే ఆలోచన చేస్తే బావుంటుంది.

– కేశవరావు, దుమ్ముగూడెం ఎస్సై

వాసవీక్లబ్ రీజియన్ కాన్ఫరెన్స్



సన్మానం అందుకుంటున్న మణుగూరు వాసవీ క్లబ్ సభ్యులు

మణుగూరుటౌన్: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మణు గూరు రీజియన్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని వీఎస్ క్రౌన్, కేసీజీఎఫ్, ఇం టర్నేషనల్ జాయింట్ సెక్రటరీ దొడ్డా మోహన్‌రావు అన్నారు. ఆదివారం మణుగూరు పట్టణంలోని వేణు ఫంక్షన్ హాల్‌లో రీజియన్ కాన్ఫరెన్స్ జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై వాసవీక్లబ్ ఇన్ టర్నేషనల్ జిల్లా వీ106ఏ, రీజియన్–1 చైర్మన్ చిత్త లూరి రమేశ్ బాబు ఆధ్వర్యంలో ఉన్న వాసవీక్లబ్ మణుగూరు, వాసవీక్లబ్ వైభవం క్లబ్ మణుగూరు –2, వాసవీక్లబ్ సారపాక గ్రేటర్, వాసవీ వనితా క్లబ్ సారపాక, వాసవీ క్లబ్ భద్రాచలం ప్రతినిధు లను అభినందించారు. మరిన్ని సేవా కార్యక్రమా లు చేపట్టి రాష్ట్రంలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిత్తలూరి రమేశ్ ఆధ్వర్యంలో సంకల్ప సేవా పురస్కారాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో ప్రధమ మహిళ చిత్తలూరి ఉమ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దోస పాటి వెంకటేశ్వరరావు, కిరాణా మర్చంట్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు దోసపాటి నాగేశ్వరరావు, కాన్ఫరెన్స్ పరిశీలకులు పెండ్యాల రోజా లక్ష్మి, వాసవీ క్లబ్ ప్రతినిధులు దారా మల్లికార్జున్, దారా నర్సింహారావు, గుమ్మడివల్లి శ్రీనివాస్, చారు గుండ్ల శ్రీనివాసరావు, బండారు నర్సింహారావు ప్రకాశ్, ధర్మరావు, దింటకుర్తి బ్రహ్మయ్య తదితరు లు ఉన్నారు.

పోలీసులకు సహకరించాలి

అన్నపురెడ్డిపల్లి: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కొత్తగూ డెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ కోరారు. మం డల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో ఆదివారం వివిధ రాజకీయ పార్టీ నాయకులతో, ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. ఎలక్షన్ కమిషన్ సూచించిన నియమ నిబం ధనలను నాయకులు, ప్రజలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు జరిగితే ప్రజలు సీ–విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, పార్టీల సమావేశాలు, ర్యాలీల అనుమ తుల కోసం సువిధ యాప్‌లో దరఖాస్తు చేసు కోవాలన్నారు. నిబంధనల మేరకు రూ.50 వేలకు మించి రవాణా చేయరాదని, ఎక్కువ మొత్తంలో నగదు వెంట తీసుకెళ్తే తగిన ఆధారాలను తీసుకువె ళ్లాలని సూచించారు. అనంతరం జిల్లా సరిహద్దు ప్రాంతమైన బూర్గుడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీస్ తనిఖీ కేంద్రాన్ని ఆయన సందర్శించి, విధు ల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్య క్రమంలో జూలూరుపాడు సీఐ ఎం.శ్రీనివాస్, ఎస్సైలు షాహీన, రవి, పోలీసు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

గ్రాండ్ ఫెస్టివల్ లోగో ఆవిష్కరణ

భద్రాచలంటౌన్: రాబోయే పండుగల సీజన్‌ను చాలెంజ్‌గా తీసుకుని ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలని భద్రాచలం డిపో మేనేజర్ రామా రావు అన్నారు. డిపో ఆవరణలో గ్రాండ్ ఫెస్టివ ల్‌కు సంబంధించిన లోగోను ఆయన ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రెండు నెలలు పం డుగల సీజన్ నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులు సమష్టిగా శ్రమించి లాభాలు సాధించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమం లో ఆర్టీసీ సీఐ గౌతమి, మేనేజర్ అల్లం నాగేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీల నియామకం



రావికంపాడులో ఎంపికైన కమిటీతో నాయకులు

చండ్రుగొండ: ఏజెన్సీ దళిత సేవాసంఘం గ్రామక మిటీల నియామకం చేపట్టినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నడ్డి రవికుమార్ తెలిపారు. ఆదివారం గానుగపాడు, రావికంపాడు గ్రామకమిటీలను నియమించారు. గానుగపాడు గ్రామకమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా కాకటి ఖాసీం, టి.సురేష్, కె.పా పయ్య, ఉపాధ్యక్షుడిగా సీహెచ్.సూర్యం, రావికం పాడు గ్రామకమిటీ అధ్యక్షుడిగా బర్ల జానకీరాము లు, ఉపాధ్యక్షుడిగా సంపత్, ప్రధాన కార్యదర్శిగా నరేష్, మహిళా అధ్యక్షురాలిగా టీ మహేశ్వరిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షుడు కోండ్రు రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి

దమ్మపేట: ఇటీవలే మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడి తల్లి చిత్రపటానికి పలువురు నాయకు లు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ నాయకులు తాటి వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ మండలంలోని దమ్మపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన చిన్నశెట్టి యుగంధర్ తల్లి అనసూయమ్మ ఇటీవలే మృతి చెందగా, ఆమె చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ములకలపల్లి జెడ్పీటీసీ సున్నం నాగమణి తదితర నాయకులు మ్రుతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు.

సంతలో ముమ్మర తనిఖీలు



చండ్రుగొండ: జాతీయ రహదారిపై నాకాబంది నిర్వహిస్తున్న అటవీ అధికారులు

చర్ల: మండల కేంద్రమైన చర్లలో ఆదివారం జరిగిన వారపు సంతకు సరిహద్దు చత్తీస్‌గడ్ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున ఆదివాసీలు తరలిరాగా వారి మాటున మావోయిస్టులు, కొరియర్లు, మిలీషియ సభ్యులు రావచ్చునన్న అనుమానంతో పోలీసులు ముమ్మ రంగా తనిఖీలు నిర్వహించారు.

ఇక్కడ జరిగే వారపు సంతకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లోని బీజాపూర్, దంతెవాడ, సుకుమా జిల్లాల్లోని అటవీ ప్రాంతాల నుంచి ప్రతీ ఆదివారం వచ్చి నిత్యావసర వస్తువులు, బియ్యం, దుస్తులు ఇత రత్రా సరుకులు కొనుగోలు చేసుకొని వెళ్లడం జరు గుతుండగా ఆదివారం కూడా భారీగా ఆదివాసీలు తరలివచ్చారు. దీంతో చర్లతో పాటు చర్లకు వచ్చే ప్రధాన రహదారులలో పోలీసులు పెద్ద ఎత్తున తనిఖీలను నిర్వహించారు. తనిఖీలలో భాగంగా వచ్చి పోయే ఛత్తీస్‌గఢ్ ఆదివాసీలను ఆపి వారిని నిశితంగా తనిఖీ చేశారు. వారి వెంట తీసుకెళ్తున్న లగేజీలను పరిశీలిచారు. సీఐ బి.రాజగోపాల్ నేతృ త్వంలో ఎస్సైలు వెంకటప్పయ్య, టీవీఆర్ సూరి, నర్సిరెడ్డిలు తనిఖీలను నిర్వహించగా తనిఖీలలో సివిల్, స్పెషల్ పార్టీ, సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో..

చండ్రుగొండ: అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి మండలకేంద్రం చండ్రుగొండలోని జాతీయ రహదారిపై నాకాబంది నిర్వహించారు. కలప లోడ్‌లతో వెళ్లే లారీలతోపాటు ఇతర వాహ నాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రేం జర్ ఎల్లయ్యతోపాటు సెక్షన్ ఆఫీసర్లు రామారావు, బాలాజీ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల సంబురాలు

పొదెం అభ్యర్థిత్వ ప్రకటనపై..

భద్రాచలం: భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీటును పొదెం వీరయ్యకు కేటాయించటంతో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సంబురాలు జరిపారు. ప్రధాన రహదారిలో బాణాసంచాలు కాల్చారు. అనంతరం పొదెం వీరయ్య అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు.

బీఫాం అందజేయడంపై..

చండ్రుగొండ: మండలకేంద్రం చండ్రుగొండలో బీఆర్ఎస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు పార్టీ బీఫాం వచ్చిన సంద ర్భంగా ఆదివారం సంబురాలు చేసుకున్నారు. ప్రధాన సెంటర్‌లోని జాతీయ రహదారిపై స్వీట్లు పంచుకుని, బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో దార వెంకటేశ్వరరావు, సీహెచ్.రామారావు, ఉన్నం నాగరాజు, టి.నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మెచ్చాకు బీఫాం ఇవ్వడం, మేనిఫెస్టో ప్రకటనపై బీఆర్ఎస్ నాయకులు స్థానిక రింగ్ రోడ్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, పార్టీ నాయకులు మంద పాటి మోహన్‌రెడ్డి, వెంకన్న, కాసాని చంద్రమో హన్, సంకా ప్రసాద్, సంపూర్ణ, తాడేపల్లి రవి, వెలుగు జాకబ్ పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: భద్రాచలం నియోజకవర్గ అభ్య ర్థిగా డాక్టర్ తెల్లం వెంకట్రావుకు బీఫారం అందజే యడంపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్య నారాయణ మూర్తి పార్టీ శ్రేణులు హర్షం చేశాయి. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేయడంపై పార్టీ కార్యాలయంలో బాణసంచా కాల్చి సం బరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, నాయకులు జానీపాషా, దామెర్ల శ్రీనివాస్, జుంజూరి జయసింహ,అల్లాడి వెంకటేష్, కొత్త మల్లేష్, పొడుతూరీ నాగరాజు, కొత్తూరు సీతారామారావు, కొమ్ము రంజిత్ కుమార్, అయ్యు పురెడ్డి శ్రీధర్,జంగిటి రాము,లంక శివ సర్పంచ్ మట్టా శివాజీ, ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటనపై..

బూర్గంపాడు: బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించటంతో బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. కార్యక్ర మంలో జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, కొనకం చి శ్రీనివాస్, గొనెల నాని, బాలి శ్రీహరి,సోము లక్ష్మీచైతన్యరెడ్డి, జక్కం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



భద్రాచలం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి అభివాదం చేస్తున్న పొదెం వీరయ్య

అన్నపురెడ్డిపల్లి: బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు బోయినప ల్లి సుధాకర్ నాయకులతో కలిసి బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు భారత రాంబాబు, కొత్తూరు వెంకటేశ్వరరావు, భూపతి నరసింహారావు, పెద్ద లక్ష్మణ్‌రావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, చల్లా రాం బాబు తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పాలకుర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో ములకలపల్లి బస్టాండ్ సెంటర్‌లో బాణసంచా కాల్చారు. పుష్పాల సాయి. మస్తాన్, హరీశ్, ప్రసాద్, నగేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మేనిఫెస్టో ప్రకటనపై మణు గూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబురాలు చేసుకు న్నారు. పార్టీ మండల, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

చర్లరూరల్: మేనిఫెస్టో ప్రకటనపై పార్టీ మండల కార్యదర్శి లంకరాజు ఆధ్వర్యంలో చర్ల బీఆర్‌యస్ శ్రేణులు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకు న్నాయి. ఈ కార్యక్రమంలో చర్ల సర్పంచ్ కాపుల కృ ష్ణార్జునరావు, దొడ్డి తాతారావు, ఆలం ఈశ్వర్, తోటమళ్ళ రవి, బోళ్ళ వినోద్, రామగిరి అరుణ్, కుప్ప నిరంజన్, కె.గణేష్, రావుల కిషోర్, సందీప్, సంతోష్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ పంజా రాజు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రక టించిన బీఆర్ఎస్ మేనిఫెస్టో సకల సబ్బండ వర్గా లకు మేలు జరిగేలా ఉందని బీఆర్ఎస్ పార్టీ మం డల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడి అమరేం దర్, మర్రి మల్లారెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ ఎస్ మేనిఫెస్టో ప్రజలు సంబరపడేలా ప్రతిపక్షా లకు దిమ్మతిరిగేలా ఉందన్నారు.



మణుగూరురూరల్: స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



దుమ్ముగూడెం: బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట బాణసంచాతో సందడి చేస్తున్న నాయకులు

ములకలపల్లి: బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పాలకుర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో ములకలపల్లి బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు బాణసంచా కాల్చారు. పుష్పాల సాయి, మస్తాన్, హరీశ్, ప్రసాద్, నగేశ్, నరేశ్ తదితరులు పాల్గొ న్నారు. మరోవైపు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో ములకలప ల్లి ప్రధానకూడలిలో టపాసులు కాల్చి, వేడుకలు చేశారు.

కార్యక్రమంలో ఎంపీటీసీ శనగపాటి మెహర మణి, సర్పంచ్‌లు కారం సుధీర్, బైటి రాజేశ్, కీసరి శ్రీను, సొసైటీ డైరెక్టర్ చీకటి ప్రకాశ్‌రావు, నాయకు లు కోండ్రు సుందర్‌రావు, శనగపాటి సీతారాము లు, బాబూరావు, తోకల గోపయ్య, సూరం పుల్లా రావు, బీబినేని హరీశ్ తదితరులు పాల్గొన్నారు